APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఆదివారం ములుగు 10-11-2024

## ఓటరు నమోదుకు యువత ముందుకు రావాలి




**నర్సంపేట - నీలగిరివార్త :** వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహించడం జరిగింది. ప్రతి పోలింగ్ బూత్ లలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి యువకులు ఓటు నమోదు చేయుటకు క్యాంపస్ అంబాసిడర్లను ఏర్పాటు చేసి అధిక శాతం ఓటరు నమోదు చేసుకొనుటకు ఫారం 6 అందు బాటులో ఉంటుందని ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తాసిల్దార్ రాజేష్ ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### న్యాయ సేవాధికార సంస్థ

## ప్రజలకు తెలవాలి

### హైకోర్టు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మి నారాయణ అలిశెట్టి

**ములుగు- నీలగిరివార్త :** న్యాయ సేవా అధికార సంస్థ గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహనా కల్పించాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మి నారాయణ అలిశెట్టి పేర్కొన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి లక్ష్మినారాయణ అలిశెట్టి హాజరయ్యారు. న్యాయ సేవాధికార సంస్థ గురించి ప్రజలకు తెలియజెప్పాలని

మిగతా 2వ పేజీలో...



## ఒక్క ఇంటినీ వదలొద్దు!

**ములుగు - నీలగిరివార్త :** ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే కై ఇండ్లకు వచ్చే ఎనుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా కేంద్రం లోనీ శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్.1 లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించారు.మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులుంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్వేలో భాగంగా ఈనెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని ఈరోజు నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు ఎనుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందు పరచాలని అన్నారు. దాదాపు 57 కు పైగా అంశాల వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎనుమరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకుకు ఒక ప్రత్యేక ఎనుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎనుమరేటర్లకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.



## వివేకానంద.. రెండో శనివారం గోవింద!

- మల్లంపల్లి నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాల
- చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేత సోడి అశోక్ డిమాండ్

**ములుగు - నీలగిరివార్త :** ప్రభుత్వ నియమ నిబంధనలు తొక్కేస్తున్న మల్లంపల్లి వివేకానంద పాఠశాలను విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాలను సర్వే చేశారు. ఈ సర్వేలో అనేకంగా సమస్యలు వచ్చాయని వారన్నారు. ప్రభుత్వం సెకండ్ శనివారం అని సెలవు ఉంటే కనీసం ప్రైవేట్ యజమాన్యం వివేకానంద ఆ పాఠశాల నియమ నిబంధనలు లేకుండా ఇష్టానుసారంగా నడుపుతున్నారని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి విచారణ జరిపి మల్లంపల్లి ప్రైవేట్ పాఠశాలలు సీజ్ చేయాల్సిన వారు డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అంత ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తావని హెచ్చరించారు.

## ప్రజలకు తెలవాలి

మొదటిపేజీ తరువాయి

సూచించారు. రూరల్ ఏరియాలో బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ పర్యవసానాలు.. కార్మిక చట్టాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం జాతీయ న్యాయ సేవా అధికారం సంస్థ దినోత్సవాన్ని పురస్కరించు కొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సూర్య చంద్రకళ, సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జే.సౌక్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, జనరల్ సెక్రటరీ కే.సునీల్ కుమార్, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 18 ఏళ్ల వారు ఓటు హక్కు పొందాలి

- ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి
- యువతకు ములుగు కలెక్టర్ దివాకర పిలుపు
- ఆదివారం ప్రత్యేక ఓటరు క్యాంపు నిర్వహిస్తున్నట్లు వెల్లడి

**ములుగు - నీలగిరివార్త :**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం తెలిపారు.ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి ఆదివారం కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట మరియు మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి రేపు కూడా 10వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.



**దివాకర టి.ఎస్.**
- కలెక్టర్, ములుగు

## హైకోర్టు జడ్జికి ఘన స్వాగతం



**ములుగు - నీలగిరివార్త :**
జాతీయ న్యాయ సేవల దినోత్సవ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనుటకు శనివారం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనిశెట్టి లక్ష్మీ నారాయణను గట్టమ్మ దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్పి శబరిష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ దేవాలయంను సందర్శించి, దర్శనం చేసుకున్నారు. కార్యక్రమములో ఆర్డీఓ ఎన్ వెంకటేష్, డిఎస్పి రవీందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌పై పోలీసుల తీరు హేయనీయం

**బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముఖ్య జంపన్న**



**ములుగు - నీలగిరివార్త :**
అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ నాయకుడు ముఖ్య జంపన్న పేర్కొన్నారు. దళితబంధు లబ్ధిదారులకు అందగా నిలవడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని నిలదీశారు. ఇది ప్రజా పాలన కాదు, రేవంత్ మార్కు రాక్షస పాలన అని విమర్శించారు. పోలీసుల చర్యలతో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే ఆరోగ్యంపై ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బానోత్ రవిచందర్‌కు సన్మానం




**ములుగు - నీలగిరివార్త :**
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్‌ను బంజార సంఘం నాయకులు శనివారం శాలువలు, బోకులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంజార సంఘం నాయకులు మాట్లాడుతూ ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కష్ట పడి పనిచేసిన మా బంజార ముద్దుబిడ్డ భానోత్ రవిచందర్ కి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బంజారాల జాతి నుండి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి పొందిన రవిచందర్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ పదవి పొందిన సందర్భంగా వారు జిల్లాలో ఎంతో మంది పేద బిడ్డలకు విద్యను అందించేందుకు తనవంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రవిచందర్ భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మన బంజార సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా సన్మాన కార్యక్రమం చేపట్టినా బంజార సంఘం అధ్యక్షులు పోరిక మోహన్ లాల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని మంత్రి సీతక్క కచ్చితంగా గుర్తింపునిస్తారని నాకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్క కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ధన్యవాదాలు తెలిపారు. బంజార బిడ్డగా నాకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందని అలాగే మన బంజార సంఘం కూడా నాకు ఎంతగానో సహరించిందని పేర్కొన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నేను ఎప్పుడు అందరికీ సహకరించి బంజార బిడ్డలకు,విద్యార్థులకూ, నిరుద్యోగులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.అలాగే నూతనంగా ఎస్ఐ గా పదోన్నతి పొందిన పోరిక రాజు కి , డాక్టర్లు వారికి అభినందనలు తెలిపారు. మాకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నా బంజార సోదరులకు,బంజార సంఘం నాయకులకు,ఉపాధ్యాయ మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బంజార సంఘం నాయకులు, ఉపాధ్యాయ మిత్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ములుగు - నీలగిరివార్త :**
శనివారం ములుగు మండల కేంద్రములో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు జేజేలు కొడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి,మైనారిటీ జిల్లా నాయకులు కుత్భుద్దీన్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు,పట్టణ యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి,భిక్షపతి,రామకృష్ణ,జిల్లా నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపురం పీఎస్‌కు సీసీ కెమెరాలు

**గణపురం - నీలగిరివార్త :**
గణపురం పోలీస్ స్టేషన్‌కు కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త, గణపురం వాస్తవ్యులు వ్యాపారరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన అట్లూరి పావన - రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి - నరసింహారావు దంపతులు రూ.40వేలు విలువ చేసే సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ రేఖ అశోక్‌కు అందజేశారు. కోటగుళ్ల కోసం రూ.8 వేలు విలువ గల మూడు సీసీ కెమెరాలను ఆలయ కమిటీకి అందజేశారు.

